# జమీన్ రైతు

Regd. No. H. NL. 18
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 13
28-3-1986
శుక్రవారం
16 పేజీలు: రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు
సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి


## ప్రధాని దయాభిక్షకు నాయకుల రాయబారం!

రాజ్యసభ ఎన్నికలు రాష్ట్ర కాంగ్రెసుపార్టీ పునాదులనే పెకలిస్తున్నాయి. ఏ నాయకుడి భవితవ్యం ఏమికానున్నదో తెలియని అనిశ్చితస్థితి నెలకొనివుంది. గాంధీభవన్‌లో ఎవరి ముఖం చూసినా ఒకరకమైన ఉద్విగ్నత. ఉద్వేగం తాండవిస్తున్నాయి.

క్రాస్ ఓటింగ్ నేరంలో ముద్దాయిల ఏరివేత పూర్తిచేసి, ఏ ఐ సి సి కార్యాలయంలో ఛార్జిషీటు దాఖలుచేసి, చేతులు దులుపుకున్నారు వెంగళరావు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వలె, ఈ ముద్దాయిలందరికీ శిక్షవేసితీరాలని ఆయన వాదిస్తుంటే, డిఫెన్సు న్యాయవాదిగా శ్రీ బాగా రెడ్డి రెండవప్రక్క రంగ ప్రవేశం చేశారు. ఇంకొకవైపు ముద్దాయిల నాయకుడుగా ముద్రపడిన డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డ్యాదులు, తమపై చర్యతీసుకుంటే ప్రతీకారంగా పార్టీని రెండుముక్కలు చేస్తామని బెదరిస్తున్నారు.

కాంగ్రెసుపార్టీ చరిత్రలో ఇటువంటి పరిస్థితి ఎదురుకావడం ఇదే ప్రథమం.

**హైదరాబాదు విలేఖరి**

ఎన్నో ఎన్నికలలో క్రాస్ ఓటింగ్‌లు జరిగినా, ఫలితాల తర్వాత ఆ సంగతి మర్చిపోవడం తప్ప, తప్పు చేసినవారిని వేలెత్తి చూపించడం ఇదే మొదలు. అందుకే ఇది పలువురు నాయకులకు మింగుడు పడడంలేదు.

క్రాస్ ఓటర్లపై చర్య తీసుకునే విషయంలో పార్టీలోనే భేదాభిప్రాయాలున్నాయి. అసలే రాష్ట్రంలో నామమాత్రావశిష్టంగా వున్న కాంగ్రెసుపార్టీ బలం, 13 మంది శాసనసభ్యులను కోల్పోతే, మరీ శిథిలమై పోతుందని కొందరు భయపడుతున్నారు. పంచాయితీలు, మండలాలకు ఎన్నికలు రానున్న ఈ తరుణంలో తప్పొప్పులు ఎంచకుండా ప్రతి కాంగ్రెసు వాడినీ కలుపుకొని, తెలుగుదేశాన్ని సవాల్ చేయడం పిసిసి ధర్మమని, లేకుంటే సాధారణ ఎన్నికలలో వలెనే, ఈ సంస్థలనుకూడా ఎన్టీఆర్ చాపచుట్టుగా తీసుకపోతాడని వీరు భయపడుతున్నారు.

వెంగళరావు వాదన ఇంకొక రకంగా వుంది. ముఠా తగవులు, క్రాస్ ఓటింగులు, వెన్నుపోట్లవంటి 'కుట్ల

—కొరవ 14వ పేజీలో

## రామనారాయణకి పదవీ యోగం?

బడ్జెట్ సమావేశాలు పూర్తికాగానే మంత్రివర్గ విస్తరణ జరగవచ్చునన్న ఊహాగానాలు, రాజధానిలో జోరుగా జరుగుతున్నాయి. తన మంత్రివర్గాన్ని విస్తరించడం లేదా సంస్కరించడంచేయాలనే తలంపు ఎన్టీఆర్‌లో చాలాకాలం నుంచి వుంది. మహానాడులో వెంకటేశ్వరరావు రచ్చచేయకుంటే, మూడునెలల క్రితమే జరిగిపోయివుండాల్సిందిది. ఆ దశలో మంత్రివర్గ విస్తరణ అంటే, తేనెతుట్టె కదిలించి నట్లవుతుందని ఎన్టీఆర్ భయపడ్డారు.

మంత్రివర్గంలో సగంమందిపై ఎన్టీఆర్ కు సదభిప్రాయంలేదు. అయ్యన్నపాత్రుడివంటివారికి అసమర్థులని పేరుంటే, మహేంద్రనాథ్, ప్రతిభాభారతి ఇత్యాదులు అవినీతిపరులని ఆయనకు అనుమానం. అందువల్ల ఇటువంటివారినందరినీ తొలగించి, శాసనసభ్యులుగా తమ సమర్థతను రుజువుచేసుకున్న యువకులకు అవకాశమివ్వాలన్నది ఆయన సంకల్పం.

కొత్తగా కాబోయేమంత్రులని ప్రచారం జరుగుతున్న యువకులలో, రాపూరు ఎమ్మెల్యే శ్రీ ఆనం రామనారాయణరెడ్డి

**మంత్రివర్గ విస్తరణ ఊహలు**

పేరుకూడా ప్రముఖంగా వినిపిస్తూంది. తెలుగుదేశం పార్టీ సంస్థాగత వ్యవహారాలలో ఇటీవల కాలంలో రామనారాయణరెడ్డికి తరచు ప్రమేయం. ప్రాధాన్యత లభిస్తున్నాయి. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని సంకటపరిచే సమస్యలు ప్రస్తావనకు వచ్చినప్పుడల్లా, తెలుగుదేశం తరపున ఆయనే మాట్లాడుతున్నారు. మొన్నటి

—కొరవ 14వ పేజీలో


నెల్లూరులో

రైల్వే స్టేషనుకు, బస్టాండ్లకు టౌనుకు అందిపుచ్చుకున్నంత దూరంలోవుండి
రుచిలో, శుభ్రతలో, ధరలలో అందరిమన్ననలు పొందిన



హోటల్ బసోట

ఇప్పుడు క్రొత్త రూపు దిద్దుకొని ఎర్‌కండిషనుతో-
స్పెషల్ వెరైటీలతో అధునాతనంగా

4-4-86 తేది శుక్రవారం

పునఃప్రారంభం



మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, స్నేహితులకు
స్వాగతం పలుకుతూ ఇకముందుకూడా మీ ఆదరాభిమానాల్ని పొందాలని
వాంఛిస్తూ-

యం. వి. రమణయ్య, యం. గురునాధ్, యం. వెంకటేష్.

# పెసరను లద్దెపురుగు పూజ్యం చేసేస్తూంది!

పెసర, మినుములవంటి కాయధాన్యాలు పండించమని ఆకాశవాణిలో వ్యవసాయ శాఖవారు విస్తృతంగా ప్రచారం చేస్తుంటారు. దానివల్ల చేసిన చేను అని, రైతుకు ఆదాయమని ప్రలోభ పెడతారు. పైగా మన దేశంలో పప్పుధాన్యాల కొరత ఎక్కువగా వుంది.

వ్యవసాయశాఖవారు చెప్పే ప్రతిమాటలో నిజముంది. రైతుల అనుభవం కూడా అదే; మొలగొలకులు అడుగు పెసర, పిల్లిపెసర, మినుము చల్లుకుంటే తమకు ఏమి పొలానికి మేలేదో వారికి తెలుసు. కాని ఏ పైరు పెట్టుకున్నా ప్రకృతి విపరీతంతో విపరీతమైన నష్టానికి గురైతే ఏ రైతు ఏమిచేయగలడు? పైరు పెట్టండి, ఈ పైరు పెట్టండి అని చెప్పి వ్యవసాయశాఖ అంతటితో తన బాధ్యత తీరిపోయినట్లు భావిస్తుంది; వాళ్ళ సలహా విని పైరు పెట్టి రైతు చావు రైతుదే!

గత సంవత్సరం పెసర మినుము బాగా పండాయి; మంచి ధర కూడా వుండింది. వాటివల్ల రైతులు నాలుగు రూపాయలు కళ్ళజూడగలిగారు. ఆ అనుభవంతో ఈ సంవత్సరం ఎక్కువగా చల్లారు; పైరు కన్నులపండుగ ఏపుగా



వుంది; దాన్ని కాపాడుకోడానికి తమంతట తాముగా సస్యరక్షణ చర్యలుకూడా తీసుకున్నారు. కాని ఏం ప్రయోజనం? పొగాకు లద్దెపురుగు, క్షణాల్లో పైరును పొట్టన పెట్టుకుంది. అది ఎంతవేగంగా వ్యాపించి పైరును తుడిచిపెట్టేసిందంటే బ్లడ్‌కాన్సర్‌కుకూడా అంత స్పీడు వుండదనుకోండి!

ఇతరచోట్లకూడా వ్యాపించిందో లేదో, వ్యాపించివుంటే నష్టం ఏమిటో తెలియదుకాని; నెల్లూరు తాలూకాలోని పెనుబర్తి, కలివెలపాళెం వగైరా మూడు నాలుగు గ్రామాలలో మోకాటెత్తు పైరు మూడునాలుగు రోజుల వ్యవధిలో ఒల్లెలై పోయిందని చెప్తున్నారు. చెట్టునిండా పురుగులే; ఆకు లేదు. కాయలు కూడా కొట్టివేశాయి. రెండుసార్లు మందుకొట్టినా కంట్రోల్ కాలేదని, కంటినీళ్ళు కడుపుకు దించుకొని పైరులో పశువులు తోలేశారని తెలుస్తున్నది. ఒకరైతు పెసర ముప్ఫయి ఎకరాలు చల్లాడు; యాభైవేలయినా మిగులుతుందని పువ్వెక్కాడుతుంటినాడు. సమూలంగా పైరు నాశనమైపోతే దుర్బలులైతే అటువంటి రైతుకు గుండె ఆగిపోక ఏమవుతుంది?

పెసర పైరును నాశనం చేస్తున్న పొగాకు లద్దెపురుగును నివారణ: (1) ప్రారంభదశలో అయితే కోరబాక్ లేక బాక్సిబాక్ లేక డర్స్‌బాక్ 1 లీటరు నీటిలో 3 మి. లీ. మందు (2) ముదిరిపోయిన దశలో - సెల్వాల్ 1 లీటరు నీటిలో 1/2 మి. లీ. మందు - కలిపి ఎకరాకు పది టాంకులకు తక్కువ లేకుండా కొట్టాలని శాస్త్రజ్ఞులుచెప్తున్నారు.

వ్యవసాయశాఖకు ఈ పురుగులు, తెగుళ్ళు నష్టంసంగతి తెలుసా? నష్టపోయిన రైతువచ్చి భోరున ఏడ్చివుంటే తెలియవలసిందే! ఏపైరుపెట్టినా రైతు గతి ఈవిధంగానేవుంది! ★


## వి. ఆర్. ట్రేడ్ లింక్స్

ఇండ్లు, స్థలములు, మెట్ట, తరి గాణి భూములు కొనదలచిన అమ్మదలచిన మాతో సంప్రదించండి.

వి. రామారావు

16-448, అత్తితోట అగ్రహారం, ట్రంకురోడ్డు,

నెల్లూరు.


# ★ ★ నామాట ★ ★

★ అర్చన 'అబ్బా' అనిపించింది!

★ ఆత్మకూరు బస్టాండు ట్రాఫిక్ - ఎందుకీ పాట్లు?

★ ఈ నాయకులేరీ? ఎటుపోయిరి?

కథల ప్రపంచంనుంచి అల్లావుద్దీను లాక్కొచ్చి, 'అర్చన' ఎదుట నిలబెడితే ఏమంటాడో చూడాలని నాకు మహా తహతహగావుంది. అద్భుతదీపం నిమిరి రాత్రికి రాత్రికి దేవేంద్ర భవనాలుకట్టగల స్తోమత తనకొక్కడికే వుందని వందేళ్ళనుంచి కథల్లో గొప్పలుపోయాడు అల్లాఉద్దీన్! ఏ "రాక్షస మహిమల" తోడ లేకుండానే, కన్నుమూసితెరిచేలోగా ఆకాశసౌధమంతటి సినిమాహాలుకట్టి, అల్లాఉద్దీనును మరపించారు మాగుంట సోదరులు.

'అర్చన'లో ప్రత్యేకతలంతా, అది నిర్మితమైన వేగమే. పాతుబడి, శిధిల రాజప్రాసాదంవలె వుండిన రంగమహల్‌కు, ఊపిరి తిప్పుకునే వ్యవధిలోగా రాజకళ తేవడమంటే మాటలా?

మాగుంటసోదర త్రయం మనసు మంచిది; అందువల్లే వారేపని తలపెట్టినా నిర్విఘ్నంగాజరిగిపోతూంది. పైకిచెప్పక పోయినా పంతాలు పట్టింపులతో కట్టిన థియేటర్ 'అర్చన': కాని, 21 తేది ప్రారంభోత్సవ సమయంలో వచ్చిన 'అహూతులు', వారితో సోదరత్రయం అరమరికలు లేకుండా మెలిగినతీరు - సంపన్నుల "సహృదయత"కు మానాగా కన్పించింది.

ఈ థియేటర్ జనంలో సృష్టించిన క్రేజ్ మాత్రం అంతింతకాదు, హాలు తలుపులు తెరవడానికి వారం ముందు నుంచే, సర్కస్ డేరానందుల్లో తొంగిచూచే చిన్నపిల్లలమాదిరి, నిక్కినిక్కి చూస్తూ రోడ్లో నిలబడ్డారు జనం. కట్టడం స్పీడు. ఖరీదులను కథలు కథలుగా చెప్పుకున్నారు. జనం చెప్పడమేకాదు- హాలులో ప్రత్యంగుళం కళ్ళు చెదరగొట్టేంత 'ఖరీదు'గానేవుంది.

అర్చన అందచందాల వర్ణన అంటారా-నేను చెప్పను. మీరే పోయి చూడండి!

• • •

ఆత్మకూరు బస్టాండుదగ్గర ట్రాఫిక్ అదుపుకోసం పోలీసులు పడుతున్నపాట్లు, చేస్తున్న సర్కస్‌ఫీట్లు చూస్తుంటే అపుకోలేని నవ్వొస్తూంది; అయ్యో పాపం అన్పిస్తూంది.

ఒకరికిద్దరు పలిస్సుపెక్టర్లు లాఠీలు ఝళిపిస్తూ హుంకరింపులు; చేతులూపుతూ కానిస్టేబిళ్ళుచేసే కథాకళి నృత్యం; మధ్యమధ్యలో పికిలిల పీ.... పీ....లు; ఇంకొకప్రక్కనుంచి లేడీ హోంగార్డు మైకులో సృష్టించే మాటల రొద. వీరందరిలో ఎవరుచెప్పినట్లు నడవాలో మనకైతే అర్థంకాదు, ఉన్నట్టుండి నాలుగుప్రక్కలనుంచి ఒకేసారి ట్రాఫికంతా కదులుతుంది; లేకుంటే నాలుగు ప్రక్కలా ఒకేసారి నిల్చిపోతూంది, ఇట్లా ఎందుకు జరుగుతుందో తెలుసుకోలేక,

—కొరవ 14వ పేజీలో

డోలేంద్ర

# ••• ఉత్తరక్రియలు



మా తండ్రి

## ఆలూరు ఆదిశేషారెడ్డిగారు

**21-3-86** శుక్రవారం స్వర్గస్థులైనారు.

వారి కర్మక్రతువులు

**1-4-86** తేది మంగళవారం నిలుపు

**2-4-86** తేది బుధవారం ఎత్తురేవు

కోవూరులో మా స్వగృహమున జరుగును.

ఆలూరు వెంకటసుబ్బారెడ్డి

డా॥ ఆలూరు వెంకటరమణారెడ్డి

డా॥ ఆలూరు వెంకటరామరెడ్డి

మనుమలు : ఆలూరు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కుమార్ రెడ్డి, రఘునాథ రెడ్డి.

అందానికే అందం తెచ్చి
ఆనందమకరందం
ప్రేక్షకులకు అందించి...

వాస్తుశిల్పానికే వన్నెతెచ్చి
సినీ కళామతల్లికి
కుసుమాంజలి ఘటించి...

విశ్వకర్మను తలపింపజేసే
వింతైన సౌకర్యాలు చేర్చి
చిత్ర, విచిత్ర సొగసులు కూర్చి...

చిత్రమందిరమంటే
ఇదిగో..ఇట్లావుండాలన్నంత
నేర్పుగా, పొందికగా కట్టిన

# అర్చన 70 ఎం ఎం ఏ.సి.

తెలుగు చలనచిత్ర లోకంలో మకుటాయమానం కావాలని..
తెలుగులో వచ్చే ప్రతి మంచి చిత్రానికి నిలయం కావాలని..
ఆశిస్తున్నాము... ఆకాంక్షిస్తున్నాము.. ఆనందపడుతున్నాము.

★

మా ద్వారా విడుదలైన సంచలనాత్మక చిత్రం "సింహాసనం" కోసం శరవేగంతో "అర్చన" నిర్మాణం పూర్తిచేసిన మాగుంట సోదరత్రయం-సుబ్బరామరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుధాకరరెడ్డి గార్లకు, అనుకున్న తేదికి నిర్మాణం పూర్తి చేయడానికి అహరహం శ్రమించిన సాంకేతిక నిపుణులు, సిబ్బందికి మా ధన్యవాదాలర్పిస్తున్నాము.

# శాంతి పిక్చర్స్

బృందావనం-నెల్లూరు టెలిఫోన్ : 5714

అర్చన ఏ.సి.లో మా ద్వారా విడుదలైన "సింహాసనం" నెల్లూరు పట్టణ చలనచిత్ర చరిత్రలో మొదటివారం కలక్షన్లలో రికార్డు సృష్టించి 41 షోలకు రూ. 1,72,241 లు వసూలు చేసి అఖండ విజయం సాధించిన శుభసందర్భంలో ఎల్లరకూ మా హృదయపూర్వక అభినందనలు.

శ్రీ శివకామేశ్వరి మహాయజ్ఞము

7-4-86 నుండి లేగుంటపాడులో

భగవాన్ శ్రీ రమణమహర్షులవారి

36 వ ఆరాధన సందర్భంగాలో

7-4-86 నుండి 16-1-86 వరకు

అఖండానందాశ్రమంలో

శ్రీ శివకామేశ్వరి మహాయజ్ఞము జరుగును.

భక్తులెల్లరు సహకరించవలెనని, యజ్ఞానికి విచ్చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

—భక్తబృందము.



నెల్లూరు

స్టోన్‌హౌస్‌పేటలో

త్వరలో ప్రారంభం

★

ఆటో జెరాక్స్

గ్రామ్స్: జెరాక్స్ ఫోన్: 3649







నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 54/85

O. S. No. 345/81

పొన్నెబోయిన జయరామయ్య —వాది

ముంగర చిన్నమస్తానయ్య —ప్రతివాది

ముంగర చిన్నమస్తానయ్యగారికి—

S/o. కోటయ్య పున్నూరు మజరా పాటిమిట్ట, నెల్లూరు తాలూకా

సదరు నంబరులో మీ తాలూకు స్థిరాస్తిని ఏలం కోరి వారి మోపక దాఖలు చేసుకున్నందుకు మీకు సేలు నోటీసు నిమిత్తం తేది 2-4 86 కి వాయిదా వేయబడి వున్నది. సదరు విషయమై మీకు గల ఆక్షేపణలు వాయిదా రోజున పగలు 10½ గంటలకు కోర్టుకు హాజరై తెలుపుకునేది. లేనియెడల మీ పరోక్షమునందు తీర్మానింపబడునని తెల్పడమయినది.

—కె. శంకరం వాది తరపున అడ్వొకేటు




ALLWYN
REFRIGERATORS

WITH NEW HITACHI JAPAN COMPRESSORS

1 YEAR GUARANTEE ON COMPRESSOR

SALES AND SERVICE

**BABU ELECTRONICS**
KAPU STREET, NELLORE. Phone : 4212



జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 50-00 |
| ఆరు నెలలకు | 26-00 |



## HORSLEY HILLS SCHOOL

HORSLEY HILLS POST
**Via Madanapalle** (A.P.)
Pin : 517 327

### ADMISSION NOTICE

An English Medium Residential Public School preparing Boys & Girls for ICSE Examination conducted by the Council for Indian School Certificate Examination-New Delhi.

Salunrious climate (4200 feet above sea level) with decent amenties. Qualified and devoted teachers. Surroundings ideal for healthy Physical and Intellectual growth of young children.

The School aims at teaching self reliance, integrity of character and all round development of personality and high academic excellance.

For enquiries/prospectus write to Principal.


# • ఉత్తరక్రియలు •



మా తండ్రి

## కలికి రమణారెడ్డిగారు

నెల్లూరు.

**20-3-86** తేది గురువారం స్వర్గస్తులైనారు.

వారి ఉత్తరక్రియలు

**3-4-86** తేది గురువారం

నెల్లూరు ఆర్.టి.సి. బస్ స్టేషన్ వెనుకవైపు శోభన్ నగర్‌లోని మా స్వగృహమున జరుగును. మా బంధుమిత్రులు తెలియగోరుతాము.

కలికి రామ్‌మోహన్‌రెడ్డి-హైమావతి
రాఘవరెడ్డి
నందకుమార్ రెడ్డి

కుమార్తె - అల్లుడు : అనుమాల నిర్మల - దయాకరరెడ్డి.

-96

మెులగొలుకు

విత్తనం

9672-96 రకం మెుల గొలుకు విత్తనం వుంది. కావలసినవారు ఈ క్రింది అడ్రసులో విచారించవచ్చు; ఫోను చేయవచ్చు.
కృషినగర్‌లో (ముత్తుకూరు రోడ్డు 4వ మైలు) శ్రీరంగమూర్తి ఇల్లు
ఫోను: 5054 లేక 3334

**FOR SALE**

Industrial Shed with
30 H. P. Power at Nellore.
Shed 2000 Sq. Feet
Land 1000 Sq. Yards.
Interested Parties Please
Advt. Box No. 321.
C/o. Zamin Ryot, Nellore:

ప్లాట్లు అమ్మబడును

నెల్లూరు వేదాయపాళెం బస్టాండు (...) నుంచి తూర్పుగా రైల్వే ... ఐవిల్ ప్రక్క సుమారు 3½ ... ప్లాటు అమ్మబడును.

పాటి శివశేఖరం
20/30 ... నెల్లూరు-2
ఫోను: 5686

# నెల్లూరు గుసగుసల్లో
## విమర్శకుడు

### జి.ప. సస్పెన్షన్

కల్లపలపక్ బెన్కి ఇక్టర్ బాల చెన్నయ్యను ఆప్పటి ఉద్యోగంతో సస్పెండ్ చేస్తూ, డిసెంబరు 27 తేది ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు కాల పరిమితి నిన్నటితో ముగిసింది. ఇంకా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు రాలేదు. సస్పెన్షను మరొక 3 నెలలపాటు పొడిగించారట.

హైకోర్టు స్టే రద్దు తర్వాత బాల చెన్నయ్య ఇక్కడికి రాలేక పోయాడే? ముఖం చూపించలేకనా? రాజకీయ సన్యాసమా?

### అడిషనల్ ఎస్. పి.

నెల్లూరు కొత్త అడిషనల్ ఎస్ పి.గా శ్రీ బి. కాశీనాథ్ నియమితులైనారు. ఆయన ఇదివరకు ఖమ్మం అడిషనల్ ఎస్.పి.గా పనిచేశారట; ఐ. పి ఎస్. కాకుండా డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా నియమితుడైన అధికారి చురుకైనవాడనే పేరుందట.

### కోర్టులో "హరిణి"

హరిణి సాంస్కృతిక సమాఖ్యవారి ఎగ్గొట్టు వ్యవహారం, దాని ప్రధాన నిర్వాహకుడు శ్రీ వి. మధుసూదనరెడ్డి మోసం ఎట్టకేలకు కోర్టుకెక్కింది.

An International Cultural Development Trust అని, కళానర్థ విజన్ సర్వీసెస్ అనే పేరుతో మార్చి 1 తేదినుండి ఏప్రెల్ 15 తేదివరకు ఎ. సి. స్టేడియంలో ఎగ్జిబిషన్ జరుపుతూ బ్రహ్మాండమైన ప్రచారంతో ప్రారంభోత్సవాలు, షాపుల వాక్, జనంలేక ఈగలు ముసురుకొని నాలుగు రోజుల్లో అది బ్యాంకు అవసరంలోకి షిఫ్టు కావడం పాఠకులకు తెలుసు.

బ్యాంకి అవసరంలో కూడా వారు ఆశించినట్లు స్టాల్సు గీల్సు రాలేదు; అన్నిరకాల లూటరీలు తప్ప కూడా వున్నట్లులేదు: సాంస్కృతిక కార్యక్రమాలు అసలు సున్నా అనుకోండి; అయినా దీపకాంతులకు, మైకుహోరుకు భ్రమసి కాలక్షేపపు జనం తొంగిచూచి వస్తున్నట్లుంది.

ఇదిట్లావుంటే ఎగ్జిబిషన్ అధిపతి వేమారెడ్డి మధుసూదనరెడ్డిగారికి రూ. 10,700 లు సమర్పించుకొని మోసపోయానంటూ విజయప్రకాష్ అనేవ్యక్తి నెల్లూరు ప్రిన్సిపల్ జిల్లా మునిసిఫ్‌కోర్టులో దావావేశాడు. ఎగ్జిబిషన్ భాగస్వామ్యంలో డివిడెండ్లు లాభాలు వస్తాయని చెప్పాడని, తాను దఫాలు వారీగా మొత్తం రూ. 10,700 లు చెల్లించానని, ఆ మొత్తాలకు మధుసూదనరెడ్డి చిన్న కాగితంపీలికలమీద రసీదులిచ్చాడని, అనంతర వ్యవహారాలమీద తనకు అనుమానం కలిగి తనడబ్బు తనకివ్వమని అడిగితే ఏమీ చేసుకుంటావో చేసుకోపొమ్మని బెదరించాడని జయప్రకాష్ దావా అర్జీలో పేర్కొంటూ, తన డబ్బు తనకు ఇప్పించవలసిందిగా కోరాడు. జిల్లా మునిసిఫ్ శ్రీ ఎ. వరప్రకరరెడ్డిగారు దావాను స్వీకరించి, ఎగ్జిబిషన్ వసూళ్ళను ఏరోజు కారోజు కోర్టులో డిపాజిట్ చేయవలసిందిగా తాత్కాలిక వుత్తరువును జారీచేస్తూ, ఎ. రాధాకృష్ణమూర్తిగారిని కమిషనర్‌గా నియమించారు.

మొదటి రెండురోజుల కలెక్షను కోర్టులో డిపాజిట్ చేయడం జరిగింది. ఈదావాలో జయప్రకాష్ పక్షంగా న్యాయవాది శ్రీ వై. వెంకటశేషయ్య దావా దాఖలుచేశారు.

దీనిపై మధుసూదనరెడ్డి ఎగ్జిబిషన్ వసూళ్లకు తనతల్లిచేత ష్యూరిటీ ఇప్పించగా, కోర్టుకమిషనర్‌ను రద్దుచేస్తూ 27 తేది వుత్తరువు చేసింది. దావా విచారణ 31 తేదికి వాయిదావేయబడివుంది.

### 7 తరగతి పరీక్షలు

టీచర్ల సమ్మెవల్ల వాయిదాపడిన 7 వ తరగతి కామన్ పరీక్షలు ఏప్రెల్ 2 నుంచి 9 తేదివరకు జరుగుతాయని డి. ఇ. ఓ శ్రీ వై. మస్తానరెడ్డి ప్రకటించారు. ఒకటినుంచి 5 తరగతుల వరకు సంవత్సర పరీక్షలు 2 తేది నుంచి, 6, 8, 9 తరగతుల విద్యార్థులకు 5తేది నుంచి పరీక్షలు జరపాలని ఆయన ఉత్తర్వులు జారీచేశారు.

### ఆంధ్రా బ్యాంకుకు నూతన భవనం

ట్రంకురోడ్డు ఆంధ్రా బ్యాంకును నిర్మల రెస్టారెంట్ ప్రక్కన కట్టిన ఆకాశహర్మ్యమంతటి ఆధునాతన భవంతిలోకి మార్చారు. కొత్త భవనానికి 20 తేది సాయంత్రం బ్యాంకు ఛైర్మన్ శ్రీ వెంకటరత్నం రిబ్బను కత్తిరించారు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షించారు భవన యజమాని శ్రీ సి. సి. సుబ్బరాయుడు, డాక్టర్ రవీంద్రరెడ్డి శ్రీమతి రేబాల దమయంతి తదితరులు మాట్లాడారు; బ్యాంకు రీజనల్ మేనేజర్ శ్రీ శ్రీహరిరావు, బ్రాంచి మేనేజర్ శ్రీ విష్ణువర్ధనరెడ్డి స్వాగతవందనాలు చెప్పారు.

1941లో ప్రారంభమైందట, నెల్లూరులో ఆంధ్రాబ్యాంకు. ఇప్పుడు ఈ బ్రాంచిలో 7 కోట్లా 30 లక్షల డిపాజిట్లున్నాయట, ఇచ్చిన అప్పులుమాత్రం

—కొరవ 9 పేజీలో

భిక్షాటనా పూర్వక శ్రీ త్యాగరాజ
స్మరణోత్సవసభ - నెల్లూరు
రి. నం. 54/76

30-3-86 తేదీనుండి 6-4-86 తేదివరకు శ్రీ త్యాగరాజ స్మరణోత్సవములు నెల్లూరు టౌన్‌హాలునందు జరుగును. అందరికి ఇదే మా ఆహ్వానము.

-డాక్టర్ వై. వి. శాస్త్రి, శాశ్వత కార్యదర్శి

SRI

# RAJU TUTORIALS

Phone : 4843

**OPP. FISH MARKET - BIG BAZAAR - NELLORE-524 001.**

## B. E., Agricultural & M. B., B. S.,

**Common Entrance - 1986 (EAMCET - '86)**

**COACHING CLASSES FROM : 4th APRIL '86 on Friday at 8-30 A. M.**

Coaching Period 35 Days. Fees: **Rs. 750/-** (for both B. E., / M. B., B. S.,) Reserve your SEAT today itself by paying Rs. 100/- or sending M. O. Each BATCH contains 45 only.

**ADMISSIONS ARE GOING ON**

Note: Hostel Fecility is available only for BOYS.

**K. P. RAJU,**
Principal & Correspondent.

# నెల్లూరు ముచ్చట్లు (3వ పేజీకొనసాగింపు)

ఆ కోట్లా రిజర్వుబ్యాంకులో ప్యాంకులంటే తల్పు డాపెట్టుకునే జనసెప్టెట్టలుగాపు. వృత్తి పాయింట్. పారిశ్రామిక రంగాలకు ఎంత ఎక్కువ మొత్తంలో అప్పులిచ్చి, సక్రమంగా వాటిని రాబట్టుకో గలగడంలోనే బ్యాంకుల ప్రతిభ వ్యక్తమయ్యేది. ఆ కోణంలో చూచినప్పుడు నెల్లూరు ఆంధ్రా బ్యాంకును పొగడాలా? తెగడాలా? అధికారులు ఆత్మవిమర్శ చేసుకుంటే వారికే తెలుస్తుంది.

## మైపాడు దోపిడి

మైపాడు గ్రామంలో బస్సు దోపిడి జరిగిందని నాలుగురోజులక్రితం ఒకవార్త వచ్చింది. పట్టపగలు, అంత పెద్ద గ్రామంలో బస్సును దోచుకున్నారా అని జనం ముక్కుమీద వేలేసుకున్నారు: పోలీసుల అసమర్థతను తిట్టిపోశారు.

కానీ తీరా విచారిస్తే, అది ఒట్టిదేనని తేలింది. మైపాడు గ్రామం నుంచి బకింగ్ హాం కెనాల్ దగ్గరకు పోవడానికి నలుగురు పట్టపువాళ్ళు-పల్లెపాళెం బస్సును నిలిపారట, వారు నలుగురూ పల్లుతెలియని కల్లుమత్తులో వుండడంతో డ్రైవరు అపకుండా వెళ్ళిపోయాడట. ఆ కినుకతో వీరు, తిరుగు ప్రయాణంలో బస్సును నిలిపి కండక్టరు, డ్రైవర్లను చావబాదారట. జరిగింది అంతే, రూరల్ సి.ఐ. శ్రీ భూపాల్‌సింగ్ ఈ నలుగురినీ అరెస్టు చేశారు.

## ప్రభుత్వ సీసాలు- నాటు సారాయి!

నాటుసారాయి పరిశ్రమకు రాపూరు తర్వాత సూళ్ళూరుపేట ప్రసిద్ధి అనే విషయం పాఠకులకు తెలుసు. ఈ రెండూ కూడా తెలుగుసారాయి అనేసంగతికూడా పాఠకులకు చెప్పనవసరంలేదు.

సూళ్ళూరుపేట సరిహద్దు తాలూకా కాబట్టి తెలుగుగంగ ఆలస్యమైనా, తెలుగు సారాయిమాత్రం మద్రాసుకు చీకట్లో పుష్కలంగా పారుతుంటుంది. సారాయి తెలుగుదైనా; సీసాలు, ముద్రలుమాత్రం తమిళనాడు ప్రభుత్వానివే!

12 తేది ఎన్‌ఫోర్స్‌మెంటు అధికార్లు సర్వారెడ్డి అగ్రహారంలోని ఇద్దరి సారా వర్తకుల ప్రవేశపు ఇళ్లమీద దాడిచేసి 16 బస్తాల సీసాలు, లేబిల్సు, సీలువేసే కరాలను పట్టుకున్నారట. సీసాలైతే దొరికాయికాని, అసలువాళ్ళు అంతు లేరట!

ధనికులు, పైగా తెలుగుదేశీయులు, ఏదో మసిబూసి మారేడుకాయ చేయబోతారు!

## బైరాగి మఠం- అధికార్ల సస్పెన్షన్

ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్లు, బైరాగి మఠం స్థలం స్వాహా వ్యవహారం- దేవాదాయ శాఖలోని చిన్న ఉద్యోగులకుయమపాశమైంది. ఈ కుంభకోణంలో సంబంధమున్న అనుమానంతో మఠం ఎగ్జిక్యూటివాఫీసరు శ్రీ పెంచలయ్య, దేవాలయం ఇన్స్‌పెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యంలను సస్పెండ్ చేశారు. ఎ.సి.బి. అధికార్ల సిఫార్సుమేరకు ఈ సస్పెన్షన్లు జరిగాయట. ఇంతటి వ్యవహారాన్ని దగ్గరుండి నడిపించారని భావిస్తున్న అసిస్టెంట్ కమీషనర్ శ్రీ పిచ్చయ్యను మాత్రం సెలవుమీద పంపారు. ఒంగోలు ఎ.సి. ప్రస్తుత్య నెల్లూరు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు.

## డిప్లొమా ఇంజనీర్లు

పంచాయితిరాజ్ డిప్లొమా ఇంజనీర్ల సంఘం జిల్లాశాఖ సమావేశం ఇటీవల జరిగింది. జి. ప. తాత్కాలికాధ్యక్షుడు శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షించారు. పంచాయితిరాజ్ ఎస్.ఇ. శ్రీ ఎం. రాఘవులు ఇ.ఇ, శ్రీ ఎం. సుబ్రహ్మణ్య రెడ్డి మాట్లాడారు. సంఘం తరఫున, ఇటీవలే స్వర్గస్థులైన డిప్లొమా ఇంజనీరు సయ్యద్ రసూల్ సతీమణికి 10 వేల రూపాయలు విరాళం అందజేశారు. సంఘం సభ్యులందరికీ ఇళ్ళ స్థలాలు, మోటార్ సైకిళ్ళు కొనుగోలుకు అప్పులు ఇప్పిస్తామని శ్రీ శ్రీనివాసులురెడ్డి వాగ్దానం చేశారు.

## మరణాలు

నెల్లూరులో నకిలీ ఖద్దరుకు సాధు సుబ్బరాయుడు ఖద్దరుగా తన పేరు శాశ్వతీకరించుకున్న అగ్ సర్టిఫైడ్ ఖాదీ వ్యాపారి శ్రీ సాధు సుబ్బరాయుడు(78) 22 తేది కాలధర్మం చెందారు.

* * *

దక్షిణ కాంగ్రెస్ నాయకుడుగా రిటైర్డ్, హెడ్‌మాస్టర్‌గా అనిర్వస్థుడుగావుండిన శ్రీ వాకిటి పుల్లయ్య (80) 22 తేది మరణించారు.

* * *

కోవూరు- సిదాలిదిదేశంగల డాక్టరుగా సుపరిచితుడైన డాక్టర్ ఎ. వెంకటరమణారెడ్డి తండ్రి ఆదిశేషారెడ్డి 21 తేది దివంగతుడైనారు. ఆయన మరొక కుమారుడు వెంకటరామరెడ్డికూడా డాక్టరే.

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకు (9672) | | |
| .. | (పాతవి) | 1750.00 |
| .. | (క్రొత్తవి) | 1350.00 |
| ఐ. ఆర్. 20 | (క్రొత్తవి) | 1350.00 |


## ఇండ్ల ఫ్లాటు అమ్మబడును

నెల్లూరుటవున్. చంద్రమౌళినగరులో వేదాయపాళెం బస్టాండు. రైలు కట్టలమధ్య సుమారు 94 అంకణాలు ఖాళీస్థలం. చుట్టు 6 అ. ఎత్తు ప్రహరీ గోడ, అందులో 12×18' రేకులషెడ్డు, బావి, టెంకాయచెట్లు, అశోక చెట్లుకలవు. ఉత్తర, దక్షిణ దిశలలో ఇనుపగేట్లుకలవు. వివరములకు,

**యన్. యశోద**

C/o. డాక్టరు యన్. హెచ్. వివేకానంద,
మూలపేట, నెల్లూరు-524 003 – ఫోన్ : 4655


## ఉగాది కవితల పోటీ

నెల్లూరు టౌన్ జేసీస్, సింహపురి సాహితీ సమాఖ్య వారు సంయుక్తంగా ఉగాది పర్వదినం 10-4-86 తేదిన నెల్లూరు, ట్రంకు రోడ్డులోని T. V. S. కళ్యాణ సదన్ నందు ఉగాది కవితల పోటీ నిర్వహించుచున్నారు. ఈ కవితలపోటీయందు ఎవ్వరైననూ పాల్గొనవచ్చు. యువతకు మా ప్రత్యేక ఆహ్వానంకూడా, కవిత వ్రాయవలసిన విషయం అర్ధగంట ముందుగా చెప్పబడును. షీల్డులతోపాటు రు. 316/-, రు. 216/-, రు. 116/- బహుమతులు, మరి ఐదు కన్సొలేషన్ బహుమతులు, మరికొన్ని ప్రత్యేక బహుమతులు ఉంటాయి. దీనికి ఎలాంటి ఎంట్రీఫీజులేదు. ఉత్సాహమున్న ప్రతిఒక్కరూ నేరుగా 10-4-86 తేది ఉ. 10 గం.కు T. V. S. కళ్యాణ సదన్, ట్రంకురోడ్డు, నెల్లూరునందు పాల్గొనవచ్చు మరేమైన అనుమానాలుంటే ఈ క్రింది చిరునామాకు వ్రాసితెలుసుకోవచ్చు.

**ఉగాది కవితల పోటీ**

C/o. స్టాండర్డ్ ప్యాకేజింగ్స్, ఇండస్ట్రియల్ ఎస్టేటు, నెల్లూరు-4.


సురాపానమందిరమెంత సుందరంగా
తీర్చి దిద్దవచ్చో..
మాంసాహార వంటకాలెంత మధురంగా
వండవచ్చో..
సర్వింగ్ కళలో సవినయత్వాన్నెంతగా
సమకూర్చవచ్చో..

ఏప్రెల్ 4 తేదే
ప్రారంభోత్సవం

మేము చేసి చూపిస్తున్నాం-మీరేవచ్చి చూడండి!

# కోకిల బార్ అండ్ రెస్టారెంట్

(హోటల్ చిన్ని ఇంటర్‌నేషనల్ ఆవరణంలో)
శ్రీనివాసమహల్ సమీపం-నెల్లూరు-524 001.

కళ్లముందు కలల ప్రపంచం నిలపలేము-
కాని, అందమైన వాతావరణం, అద్భుత సేవలతో
కలలే నిజమైన అనుభూతి కల్పించగలం!

## ప్రకటన

మా క్లయింటు చుక్కా ప్రస్తుతం కోవూరు గ్రామ కాపురస్తుడుగా వుంటున్న పెళ్ళకూరు పట్టాభిరామయ్య యొక్క వస్తువుల తెలియజేయునదేమనగా:

మా క్లయింటుని బావగారైన ఇందలి వెంకటసుబ్బయ్య కుమారుడు కోటయ్య 24-10-84 తేదీన వ్రాయించి ఇచ్చిన వీలునామా ప్రకారం తనతల్లికి ఇందు యావదాస్తి తన అనంతరము తన భార్య, నా క్లయింటు అగు ఇందలి రాఘవమ్మ జీవిత పర్యంతం అనుభవించు కుంటూ, దానిపై దాన విక్రయాధికారములు లేకుండా ఆమె జీవిత కాలము వరకు అనుభవించి, ఆమె తదనంతరం, ఆమె అన్నదమ్ములు అనగా కోటయ్య బావమరదులు 1. పి. పట్టాభిరామయ్య, 2. పి. సుబ్బయ్య, 3. పి. గోపాలయ్య, 4. పి. శ్రీనివాసులు నలుగురున్నూ సమాన భాగములు తీసుకొని అనుభవించుకొనునట్లు ఇందలి కోటయ్య వీలునామా వ్రాయించి ఇచ్చి వున్నారు సదరు కోటయ్య భార్య ఇటీవల అనగా 11-2-86 తేదీన మరణించినది. ఆమె తదనంతరము పై వారలములందు మా క్లయింటున్నూ అతని సోదరులు పి. సుబ్బయ్య, పి. గోపాలయ్య పి. శ్రీనివాసులు సమానముగా పంచుకొని అనుభవించుకొనునట్లు ఈ వీలునామా ద్వారా కోటయ్య తాలూకు వుండు యావదాస్తిని పై వారసులు అనుభవించవలసినదేగాని ఇతరులకు ఎవ్వరికీ ఈ ఆస్తిలో యేలాటి హక్కులేదని ఇందు మూలముగా యావన్మందికి పి. పట్టాభిరామయ్య తరఫున నేను ప్రకటిస్తున్నాను.

-బి. వి. రమణారెడ్డి

---

# శివారెడ్డి పద్యాలు

### టీచర్ల నమ్మి

ప్రైవేటు స్కూలు పెంచుకున్న యాజమాన్య
మెక్కిస్తే కమ్మరుమున్న కొన్ని
మంచిగ న స్కూళ్ళు మూసిపారేశారు
మాయ వేషధారి మంత్రివరుడు!

ఉత్తీర్ణత శాతం తగ్గినందుకు
నష్టపరిహారం, అయ్యవార్ల
పేరు వాయిదా వేసి, పోటు తమ్మ
యేడ తేడ పళ్ళ యూడబోదు?

వెంపరేస తోసి చేరండి ఒకమీద
నెయ్యాకలండి నమ్మి పెయిడలిస్తె
ఇంటి పనికి పెండి నేసిగురూ తక్క
న వెను కమింది కలసికుంటి!

### రాజ్యసభ ఎన్నికలు

చాపదెబ్బ రాజ్యసభ ఎన్నికలలోన
యెందుకు లంగిరేను కల్ల తీర్చి.

చాటుమాటుపేరి చెప్పట్టు దరుకుండి
తెచ్చిపోయ్యి పనుపు పడ్డిందంత!

ఒకరికొకరు తమ్ముకోసి కుస్తీకట్టు
పట్టుకో- తొడలు దట్టుకోని
కాలిగోను పదవు టిడిగిపారేస్తుంది
అన్ని తెలిసి వెళ్లి లయినవాళ్ళ!

బయటకెళ్లి ఎన్ని సొట్టయిన పడవచ్చు,
తిట్టవచ్చు, దయ్యాల్లుపచ్చు
దాటి యేసు తెప్ప తిగలెయ్యగారాదు
ఒప్పతప్పులెన్నో వుండవచ్చు!

### కాత్యాయని [కోవూరు]

చెల్లి! కాత్యాయని, వ
నరిల్లుము నూరేళ్ళపాటు; తినబల్లా, కొ
కొల్లలు లడ్డు జిలేబిల,
మళ్లీ రమ్మంటి పెస్త మాదిరిజూస్తా!

---

## జిల్లావార్తలు

(7 వ పేజి కొరవ)

న్యాయశాఖ శ్రీ వి. కుమార్ పిలుస్తున్నారు. వివరాలకు ఆయన పే. కే. పు రి టి. యా అల్లూరు, నెల్లూరుజిల్లా అన్న చిరునామాతో వ్రాయండి.

### కలిచేడు పిల్లల పాట్లు

కలిచేడులోని బి. సి. హాస్టల్‌ను ఇటీవల పొరుగునవున్న తిరుమెన్ల గ్రామానికి మార్చారట. ఇదివరకు స్కూలు, హాస్టలు ప్రక్కప్రక్కనే వుండడంతో పిల్లలకు సౌకర్యంగా వుండేది. ఇప్పుడు రెండింటికి మధ్య రెండున్నర కిలోమీటరు దూరం ఏర్పడింది పిల్లలు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం కలిసి దాదాపు 10 కిలో మీటర్లు నడవవలసి వస్తున్నదట. ఎర్రటి ఎండలో చెప్పులు కూడా లేని కాళ్ళతో పసిపిల్లలు అంతదూరం నడవలేక, ఒక్కొక్క రోజు మధ్యాహ్నం భోజనానికే పోవడంలేదట పిల్లల కష్టాలు చూస్తుంటే ఎవరికైనా కంటనీరు ఉబుకుతుందని ఒక గ్రామస్తుడు ఆవేదన పడుతున్నారు.

ఏకారణంచేత మార్చారో కాని, అధికార్లు పిల్లల కడగండ్లు చూసైనా తక్షణం హాస్టలును తిరిగి కలిచేడుకు తేవడం అవసరం. కలెక్టరుగారైనా వారిని కరుణించాలి.

### వాసిలి ప్రమాదవు చావు

ఆత్మకూరు తాలూకా వాసిలిదగ్గర, బొంబాయి హైరోడ్డులో 20 తేది ఒక కారు ప్రమాదం జరిగింది; కనుమర్లపూడి శేఖర్ (33) అనే యువకుడు మరణించాడు.

శేఖర్ పోరుమామిళ్ళ గ్రామస్తుడట; ఫర్నిచర్ వ్యాపారం చేసేవాడట పనిమీద బుచ్చిరెడ్డిపాళెంవచ్చి, బద్వేలుకు వెళుతున్న ట్యాక్సీ (ఎపిసి 5589) ఎక్కాడట. అందులో డ్రైవరుకాక, మరి ద్దరుకూడ వున్నారట.

11 గంటల ప్రాంతంలో వాసిలి దగ్గర రోడ్డుప్రక్కన కరెంటు స్తంభాలతో నిలబడివుండిన ఒకలారీకి ప్రమాదవశాత్తు కారు గుద్దుకొందట స్తంభాలు, అద్దాలను పగులగొట్టుకొని లోపలకువచ్చి, శేఖర్‌ను చంపేశాయట; తక్కినవారికి స్వల్పగాయాలు.

ఆత్మకూరు సి. ఐ. శ్రీ వాసుదేవన్, సబిన్స్‌పెక్టరు డ్రైవరును అరెస్టుచేసి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### భగత్‌సింగ్‌కు గూడూరు యువకుల నివాళి

భగత్‌సింగ్ 55 వర్ధంతి సందర్భంగా గూడూరులో 23 తేది దాదాపు 80 మంది యువకులు ఒక ప్రదర్శన నిర్వహించారు. యువజన సమాఖ్యకు చెందిన తిరుపతయ్య విజయకుమార్ దీనికి నాయకత్వంవహించారు. తర్వాత సభ-కమ్యూనిస్టునాయకులు జె. వి. నారాయణ, పి మురళీధరావు మాట్లాడారు.

### గూడూరు కాలేజికి ఉదారంగా విరాళాలు

గూడూరులోని దువ్వూరు రమణమ్మ మహిళా కాలేజికి విరాళాలు వసూలు చేయాలని ఏ శుభ ముహూర్తంతో అనుకున్నారోగాని, ఒక వరదలాగా వచ్చి పడ్డాయి విరాళాలు. శివ కాత్యాయనిగా ధర్మకర్త శ్రీ యల్లసిరి శ్రీనివాసులరెడ్డి కలెక్టర్‌ను ఒప్పించి, మెప్పించి గ్రామీణ కాంతిపథం క్రింద 4 లక్షల 60 వేలు తెచ్చారు. మంచి బోటు అది. కాలేజీ కార్యదర్శి, - క్టర్ సి. ఆర్ రెడ్డి వదాన్యులతో ఒక మీటింగుపెట్టి, పరిస్థితి వివరించగానే శ్రీ ఆల్లారెడ్డి శ్యామసుందర రెడ్డి రెండు లక్షలిస్తానని చెప్పారు. శ్రీ మొలకల సుబ్బరామరెడ్డి, తన కోడలు ప్రభావతమ్మ పేర ఒక గది కటిస్తానన్నారు ఇంకా- శ్రీ వాయుగుండ్ల సుబ్బరాయులుశెట్టి, రతన్‌చంద్ బ్రదర్స్, ఆడిటర్ శ్రీ నాగరాజు, శ్రీ జె. కె. రెడ్డి, శ్రీ సుబ్బారావు, శ్రీ అల్లూరు ఆదిశేషారెడ్డి తలా 15 వేలు వాగ్దానం చేశారు.

అనుకున్న మొత్తం సమకూరేసరికి, తంబుశెట్టిగుంట దగ్గర శ్రీ యల్లసిరి శ్రీనివాసులురెడ్డి చేతనే శంకుస్థాపించి, భవన నిర్మాణం ప్రారంభించారు. రాజకీయాతీతంగా, సంపన్నులందరూ ఒకచోటచేరి, లోగా అభివృద్ధికి తమవంతు కృషి చేయడం గూడూరు పట్టణం చేసుకున్న అదృష్టం కాబోలు. ★

---


## హరికథలు, బుఱ్ఱకథలు

సరసభరితముగా చెప్పబడును.

తారాసిస్టర్స్ బుఱ్ఱకథ దళము

టి. సి. తారాకుమారిభాగవతారిణి

టి సి. కళావతిభాగవతారిణి

వివరములకు :

టి. సి. తారాకుమారిభాగవతారిణి
1/487 లింగబలిజ వీధి. నవాబుపేట.
నెల్లూరు-524 002.



నిర్మల వక్కపొడి పొట్లములు కట్టుటకు
బాలురు, బాలికలు కావలెను
లక్ష్మీపురం - నెల్లూరు



మారుతికారు కావలసినవారు
సంప్రదించండి ఫోన్ : 3795



## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ముత్తుకూరు

### బంగారు నగల వేలం

Agl. 9/337-A 9/483 9/486 9/511 9/623 9/668
9/684 9/742 9/855 9/856

Renewal A/c.'s.: Ag. 11/798 11/799 11/642
and P. 11/69.

అయ్యా! పైన తెలిపిన ఖాతాలలోని బంగారు నగలను మీరు సకాలంలో అప్పచెల్లించి విడుదల చేయనందున 1986 మార్చి 29 తేది శనివారం మ. 3 గం.కు మా బ్యాంకు ఆవరణమునందు, బహిరంగ వేలం వేయుదుమని మా ఖాతాదారులకు తెలుపుచున్నాము. ఇందువలన కలుగు కష్టనష్టములకు బ్యాంకువారు బాధ్యులు కారని తెలియపరచడమైనది.

-బ్రాంచి మేనేజర్.



# కోచింగ్ ఇండియా

అంతర్జాతీయ సంస్థ 'విసు' ఆధ్వర్యంలో

★

EAMCET '86 పరీక్షలకు

4-4-86 నుండి కోచింగ్ ప్రారంభం

హాస్టల్ సౌకర్యం ఉంది.

వివరాలకు :
కార్యాలయం
16/1179, కస్తూరిదేవి నగర్
నెల్లూరు-524 001

శిక్షణ కేంద్రం
గాంధీనగర్
సాయిబాబా మందిరం వీధి చివర
నెల్లూరు524 001

1-5-86 నుంచి పాలిటెక్నిక్ శిక్షణ తరగతులు ప్రారంభం.

## నామాట

(4 పేజీ తరువాత)

తిరిగి ట్రాఫిక్‌ంతటినీ దారిలో పెట్టడానికి అప్పుడు పోలీసులు పడే హైరానా చూస్తే ఎవరికైనా నవ్వొస్తుంది.

ఒకేచోట ట్రాఫిక్ కంట్రోలుకు ఇన్ని పోలీసులు ఎందుకు? అంతర్గత రక్షణ ప్రమాణాలు పదమూడైపోవడంతో కూడా ట్రాఫిక్ అయింది. అయినా పోలీసులు కొత్తూరు నుంచి వచ్చే వాహనాలను ట్రాఫిక్ ఐలెండ్ చుట్టూ తిరిగి పొమ్మంటున్నారు. ఏ గందరగోళానికి ఇదే కారణం.

కొత్తూరు, వేమ్బూరాకైన వైపునుంచి అంకిరెడ్డి పీడురా వెళ్ళే వాహనాలను ఐలెండ్ చుట్టూ లేకుండా నేరుగా వదిలేయవచ్చు. కొత్తూరు నుంచి స్టోన్‌హౌస్ పేటకు వెళ్ళేవాహనాలకు కూడా నిర్బంధాలు అనవసరం. పేటనుంచి వచ్చే వి.వేమ్బూరావైపునుంచి పేటకు వెళ్ళే వాహనాల కంట్రోలు చేయవలసి వుంటుంది. ఈ ఏర్పాటుచేస్తే మొత్తం ట్రాఫిక్ అదుపుకు ఒక్క కానిస్టేబిల్ చాలు; అసలు సమస్య తీరుతుంది.

పాతరోజుల్లో పోలీసు రికార్డు నేరవ త్వరలో సెంటర్ ద్వారా మంచి పేరు పొందేవారు; ఇప్పుడు అవి తమ తెలియ చేయకపోవడంతో ట్రాఫిక్ అదుపులో అసమర్థులనే పేరు పొందుతున్నారు. పోలీసులు ఒక ప్రతిష్ఠ పొందడానికి ప్రయత్నిస్తారా, ఎన్ని ఉండడంచక కొత్తదా!

• • •

తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లా రాజకీయంలో కలకలం సృష్టించిన కొత్తతరం నాయకులు ఇటీవల కన్పించడంలేదే! ఏంటివల్ల! ఆనం గారికి చేసిన ద్రోహం. ఎమ్మెల్యే పదవి దూరమైనా ఫలించకుంతే, మాజీ గంగాధరంగారు రెండేళ్ళపాటు జిల్లా రాజకీయాల్ని కొనగోటితో తిప్పారు. జి.వి. శేషయ్య మొదలుకొని. ఎమ్మెల్యేలనుంచి ఆ పదవి దక్కా తరగని. లేదా తాను తప్పుకొని లేదా. ఇదా నాయకులెవరూ లేరు అంతటి వైరాగ్యులు. ముద్దసాని దిగ్విజయంగా పొందిన గణరంగమింతలే. ఆయన రాజకీయానుభవం ఎంతవరకు పీరిందో అర్థంచేసుకోవచ్చు.

కాని ఆరునెలలు ఐవరల నెల్లూరులో అయన దర్శనభాగ్యమే కలడంలేదే. ఎందుల్లో? పేరైనా విన్పించడంలేదే. ఎవ్వరి కారణంబు?

అన్నగారి అభిమాన పుత్రుడుగా, తానే జిల్లాకు ముఖ్యమంత్రిగా వెలిగిన రమేష్‌రెడ్డి రాజకీయజీవితంకూడా, గాలి తీసిన బెలూన్‌వలె చప్పబడిపోయినట్లుంది. ఏస్. పి., డి. ఎస్. పి. లనే శాసించేస్థాయికి ఎదిగిన ఆ యువకుడు సైగా ఇంటిపట్టునే వుంటున్నాడేంటో?

పీ ద్దరేగారు-తప్పుకారి చేజిక్కిన కౌన్సిలర్ పదవితప్ప మరేమీ పొందలేకపోయినా, మొన్నటిదాకా అందరినోటా నానిన వై. టి. నాయుడు; పదవిదిగగానే పత్తాలేకుండా పోయిన బాలచెన్నయ్య; రాష్ట్ర తెలుగు మహిళకే సారథ్యం వహించిన గిరిజాకుమారి, మునిసిపల్ వైస్‌ఛైర్మెన్ పదవి ఆహాగళస్తనమె అయినా, దాన్ని పట్టుకొని ముఖ్యమంత్రు లందరి ఎదుటా ముప్పొద్దులా మెసలిన ఆనం వివేకానందరెడ్డి .... ఏరీ .... ఈ నాయకులందరూ ఎటుపోయిరి, ఏ అడవులలో అరణ్యవాస్తవాసాలకేగి అనుభవిస్తుండిరి! పత్రికలలో పేరైనా విని పించుటలేదే!

★

## జనవాణి

(3వ పేజీ తరువాత)

దబాయింపుతో కొన్నిరోజుల వ్యవధి తర్వాత అరెస్టున్నులుదండిన సొర్వు శ్యాలుకూడా వున్నాయి. కనీసం ఈ సారైనా అటువంటి అవకతవకలు జరగకుండా నివారించాలని కమీషనరుకు విజ్ఞప్తి.

నెల్లూరు -నెమలి రాధాకృష్ణయ్య.

★

## పదవీయోగం

(మొదటి పేజీ తరువాత)

రాజ్యసభ ఎన్నికలలో 'దొంగ'లను పట్టుకునే గూఢచారిత్వం నుంచి, ఎలక్షన్ ఏజెంట్‌వరకు సర్వం తానై నిర్వహించాడు దీనర్థం- ముఖ్యమంత్రే కాక, ఆయన అల్లుడు కూడా నారాయణపై కరుణ కటాక్ష వీక్షణాలు ప్రసరింపజేస్తున్నారని అనుకోవచ్చునేమో! అందువల్లే కొత్త మంత్రులలో ఆయన పేరు విన్పడుతూంది.

అయితే నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిని మంత్రివర్గం నుంచి తప్పించాలనే తలంపు ఎన్.టి.ఆర్. లో చాలాకాలంగా వుంది. కానీ. ఆయన్ను కదిలిస్తే కులం పేరుతో వ్యతిరేకత పెల్లుబికి వచ్చునని భయపడుతున్నారు అదీగాక, శ్రీనివాసులురెడ్డి వల్ల పార్టీకిగాని, ప్రభుత్వానికి కాని ఒనగూడే ఇమేజేమీలేదనే అభిప్రాయంకూడావుంది. అయినా ఆయన్ను తొలగించానికి భయపడుతున్నారు.

శ్రీనివాసులురెడ్డిని తొలగించలేని పక్షంలో, రామనారాయణరెడ్డికి మంత్రిత్వం బదులు మరేదైనా పదవిని కట్టబెట్టే అవకాశాలు ఉన్నాయనికూడా ఊహాగానాలు సాగుతున్నాయి. ఆయన అదృష్టం ఎట్లావుందో మరి.

★

## రాయబారం

(మొదటి పేజీ తరువాత)

సంస్కృతి' నుంచి కాంగ్రెసు ఇంకా బయటపడలేదనే అభిప్రాయం ప్రజలలో ఏర్పడితే. ఎంత బలసమీకరణచేసినా ఎన్టీఆర్‌ను ఓడించడం కష్టమని, క్రాస్ ఓటర్లపై చర్య తీసుకుంటే ప్రజలలో పార్టీకి ఇమేజ్ పెరుగుతుందని, దీనివల్ల కల్గే నాయకుల నష్టం- విస్తృత ప్రాతిపదికపై లభించే ప్రజాభిమానంతో పోల్చి నప్పుడు చాలా స్వల్పమని ఆయన బల్లగుద్ది వాదిస్తున్నాడు.

ఇరుపక్షాలలో అవేశకావేశాలు పెరిగి పార్టీ బ్రతుకు బజారున పడకముందే ఏదొ ఒకటి చేయాలన్న రాజీవర్గానికి శ్రీ బాగారెడ్డి నాయకత్వం వహిస్తున్నారు. వెంగళరావును ఒప్పించడానికి వీరుచేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి.

అందువల్ల క్రాస్ ఓటర్లకు క్షమాభిక్ష ప్రసాదించమని కోరుతూ బాగారెడ్డి. మరి కొందరితోకలిసి ప్రధాని రాజీవ్‌గాంధీ వద్దకు రాయబారం వెళ్ళివున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతంకాంగ్రెస్ ఎదుర్కొంటున్న క్లిష్టపరిస్థితులు పంచాయతీఎన్నికలదృష్ట్యా కాంగ్రెసువాదులనమైక్యతావసరం, రాయలసీమలో రాజశేఖరరెడ్డిని కోల్పోతే పార్టీకి జరిగే కష్టనష్టాలు, తదితరాలన్నింటిని ఆయన కేంద్రనాయకులకు నివేదించారట.

అయితే కేంద్రంలో వెంగళరావును సమర్థించే శివశంకర్ వంటి నాయకులు వీరిని ప్రతిఘటిస్తున్నారు. ఇప్పుడు అంతిమ నిర్ణయం ప్రధాని భుజస్కంధాలపై పడింది. ఆయన ఏమిచేస్తారో ఎవరూ వూహించలేకున్నారు.

★

## పంచాంగం

### మార్చి తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 29 | శని | చవితి | రా. 1-05 | గం.వ. |
| 30 | ఆది | పంచమి | రా. 10-49 | ,, |
| 31 | సోమ | షష్ఠి | రా. 8-10 | ,, |

### ఏప్రిల్ తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 1 | మంగళ | సప్తమి | రా. 5-53 | ,, |
| 2 | బుధ | అష్టమి | వ. 3-38 | ,, |
| 3 | గురు | నవమి | వ. 1-43 | ,, |
| 4 | శుక్ర | దశమి | వ. 12-08 | ,, |

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

## జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సర చందా | 50-00 |
| ఆరునెలలకు | 26-00 |


## ఇల్లు అమ్మబడును

నెల్లూరు, దర్గామిట్ట, యం. జి. బ్రదర్సు ఎదురుగా రామ్‌నగర్‌లో డోర్ నంబరు 24/1921 ఇల్లు అమ్మబడును.

వివరములకు :

టి. సింహాద్రి

యం. జి. బ్రదర్స్

దర్గామిట్ట – నెల్లూరు


## శ్రద్ధాంజలి



1910 - 1986

మా అభివృద్ధికి మూలపురుషుడు

వితరణ గుణశీలుడు

మా తండ్రి

## సాధు సుబ్బరాయుడు శెట్టిగారు

22-3-86 తేది శనివారం స్వర్గస్తులైనారు.

వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని

భగవంతుని ప్రార్థిస్తూ-

సాధు నరసింహరావు

సాధు నారాయణరావు

సాధు నాగేశ్వరరావు

సాధు అన్నపూర్ణమ్మ-భార్య మరియు కుటుంబ సభ్యులు

# చిత్రపరిశ్రమ: ముఖ్యమంత్రి ఉపేక్ష

విశ్వనాథ్ ... శ్రీలక్ష్మి, ప్రసాద్ బాబు, ... పి. ఎల్. నారాయణ, ... నటించారు. మాటలు: గణేశ్‌పాత్రో. పాటలు: సి. నారాయణ రెడ్డి, వేటూరి సుందరరామమూర్తి. సంగీతం: చక్రవర్తి. కెమెరా: తివారి. ఆర్ట్: భాస్కరరాజు. ఎడిటింగ్: జి. రాజగోపాల్. నిర్మాణ పర్యవేక్షణ: వి. సుబ్బరాజు. డైరెక్టర్: రాజావంద్య

సుబ్బరామిరెడ్డికి విశాఖపట్నంలో అత్యాధునికమైన స్టూడియోను నిర్మించాలనే తలంపువుంది. అదికూడా త్వరలోనే నెరవేరుతుందని ఆశిద్దాం.

## హైదరాబాద్‌లో చిత్రపరిశ్రమ ఇంకేం బాగుపడుతుంది?

కర్నాటకలో సినిమాలు నిర్మించే వారికి అక్కడి ప్రభుత్వం ఒకచిత్రానికి రెండున్నరలక్షల రూపాయలను సబ్సిడి రూపంలోను, చిత్రం విడుదలయ్యాక యాభైశాతం వినోదపు పన్నులో రాయితీ రూపంలోనూ ఇస్తూంది. ఇంత ఆకర్షణీయంగా సౌకర్యాలు కల్పించి, ప్రోత్సహిస్తోందికాబట్టి, కర్నాటకలో చిత్రనిర్మాణం ఎక్కువగా జరుగుతోంది. కొందరు తెలుగు నిర్మాతలుకూడా బెంగుళూరు, మైసూరు నగరాలలో కన్నడ చిత్రాలు తీసి, లాభాలాభాలు ఆర్జిస్తున్నారు. కాని, మన రాష్ట్రప్రభుత్వం అలాంటి సబ్సిడీ లేదు. అది నిర్మాతలకు సకాలంలో అందదు. అసలు ప్రభుత్వం ఏవిధమైన ప్రాథమిక సౌకర్యాలనూ కల్పించలేదు.

సినిమా వార్తలు
(11వ పేజి తరువాయి)

హైదరాబాదులో చిత్రాలు తీసేకారికి అదనంగా మూడు నుంచి నాలుగులక్షల రూపాయలు ఖర్చవుతూంది. ఈ విషయం మన ముఖ్యమంత్రికి తెలియనిది కాదు. ఆయన నిమ్మకు నీరెత్తినట్టు వుండడంతో నిర్మాతలు హైదరాబాద్‌లో చిత్రనిర్మాణం సాగించడానికి తడబడుతున్నారు. ఏ చలనచిత్రసీమ నుంచి నేను ఆసిస్తికేవిద్యార్థి — చలనచిత్రసీమపట్ల మన ముఖ్యమంత్రి ఉపేక్షించడం ఎంతమాత్రం తగదు.

## జయసుధ మాజీ భర్త కె. రాజేంద్రప్రసాద్ ఖైదు

రాజ్యసభ ఎన్నికలలో సర్వారాయుడు చౌదరికి ఓటు వేయడానికి యాభైవేల రూపాయలతో ప్రలోభపరిచారని ఆరోపింపబడ్డ శాసనసభ్యుడు శ్రీ కె. సత్యనారాయణ చేసిన ఫిర్యాదు పురస్కరించుకొని అఫ్జల్‌గంజ్ పోలీసువారు వలపన్ని పట్టుకున్న నలుగురిలో జయసుధ మాజీభర్త కె. రాజేంద్రప్రసాద్.

## ఏమిటో చిత్రాల పేర్లు

రిజిస్టర్ అయిన కొన్ని చిత్రాలపేర్లు ఎంతో తమాషాగా వున్నాయి. సింహపురి క్రియేషన్ "ముఖ్యమంత్రి జిందాబాద్", శ్రీ గణపతి సచ్చిదానంద ప్రొడక్షన్స్ 'కులాల కురుక్షేత్రం', శ్వేతచిత్ర ఇంటర్నేషనల్ 'పారిపోయిన పతివ్రతలు', నవజ్యోతి ప్రొడక్షన్స్ 'అర్ధరాత్రి అనుగ్రహం' సుచిత్రా ఆర్ట్ క్రియేషన్స్ 'ఆషాఢమాసం', పద్మశ్రీ ఆర్ట్ పిక్చర్స్ 'బజారుబ్రతుకులు'.



ఇటీవల నెల్లూరులో జరిగిన నెప్టా ఉత్సవాలలో, ఆంధ్రజ్యోతి వారపత్రిక సంపాదకుడు పురాణం సుబ్రహ్మణ్యశర్మను సన్మానిస్తున్న నెల్లూరు డి.ఎస్.పి. లక్ష్మణ్ మోహన్, సుందరరామరెడ్డి.


స్వాతిముత్యం
(13వ పేజి తరువాయి)

లేదు. ఒక తెలివితక్కువవాడు కష్టాల కడలిని దాటేందుకై దేవాలయం మెట్లు కడగమంటే, కడిగికడిగి నడ్డి విరిగిపోతుంది. ఆదేవ్యక్తి వచ్చి అకస్మాత్తుగా మెడలో తాళికడితే, కిమ్మనకుండా కట్టించుకుంటుంది. స్త్రీకి ఆలంబన కావాలి. సరే, ఇదా ఆలంబన? ఇదా దర్శకుడి పరిణతి? తోడుకోసం పిచ్చివాణ్ణి కట్టుకుంటేమాని, నేర్పుగా ఏదన్నా పనిలో పెట్టి సంస్కరించుకునే బాధ్యతలేదూ లలితకి? ఎదురింటి జలాయి ఒకడువచ్చి శివయ్యను ముస్తైతుకోమని, రజక దంపతులు ఏదన్నా పనిగూనుకోమని సలహాఇస్తారు; కాని, లలిత ఆపనిగూడా చెయ్యదు. ఇక లలిత మామగారువచ్చి లలితనుండి శివయ్యను వేరుచేయడానికి ప్రయత్నించడం "మేరానామ్ జోకర్" లాంటిదే. బలమైన డ్రామావున్న ఇతివృత్తాన్ని విశ్వనాథ్ పకడ్బందీగా మలచుకోలేకపోయాడు. సుత్తి వీరభద్రరావు దంపతుల మధ్య మామగారి గోల ఇదివరకటి 'శ్రావణ శుక్రవారం'లో రమణారెడ్డి సంధ్యావందనం ప్రహసనానికి పేలవమైన అనుకరణ. బొమ్మగా నిర్మలకు ఈ మాదిరిపాత్రలు కొట్టిన పిండి. దీపస్నానపట్టం ఎందుకు చెప్పండి. నేలబారు ప్రేక్షకులకోసం కాకపోతే? గొల్లపూడి పాత్ర బావుంది. అతడ్ని శివయ్య దాటగొట్టాక ఆకేసు ఏమైనట్టు? చిత్రంలో మనకు మరపురానిదల్లా అద్భుతమైన లొకేషన్స్. వాటిని కట్టిబంధించిన రఘు ఛాయాగ్రహణం. ఇళయరాజా సంగీతం ఎక్కడా తెలుగుదనంలేకుండా అరవవాసన కొడుతూంది. మహదేవన్‌లాగా పాటకు పాదోత్తుకుండా, ట్యూనుకు పాటరాసే సంప్రదాయం మరి, ఏంచేద్దాం! సుశీల గాత్రంలో ప్రాణంపోసుకున్న లాలిపాట సాహిత్యం బావుంది. చిత్రంచూసి బయటికివస్తుంటే అనిపించకమానదు, తెలివితక్కువ భర్తను దారికితెచ్చిన 'అర్ధాంగి' (స్వయంసిద్ధ) ఇంతకంటే బాగుందికదా! అని. ★

National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్
ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.


త్వరలో!
హరితచిత్ర మూవీస్
వంశీ
ఆలాపన
ఇళయరాజా
యమ్వీ.రఘు
అనిల్‌మల్నాడ్
నిర్మాత: పెళ్ళకూరు అమరేంద్రరెడ్డి B.A.L.L.B
నిర్వహణ: ఎ.జగన్మోహనరెడ్డి B.A.L.L.B
నెల్లూరు: శ్రీ సాయిబాబా పిక్చర్స్ (నెల్లూరు) చిత్తూరు: శ్రీ వెంకటకృష్ణా ఫిలిమ్స్ (తిరుపతి). సీడెడ్: రూపాఫిలిమ్స్ (గుంతకల్లు)
తూ॥ గోదావరి: శ్రీ లక్ష్మి మూవీస్ (రాజమండ్రి), శ్రీకాకుళం, విశాఖపట్నం: విజయలక్ష్మి ఫిలిమ్స్: (విశాఖపట్నం)
మైసూరు యస్. పి. ఎంటర్ ప్రైజెస్ [బెంగుళూరు]